నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శుక్రవారం | మార్చి 01, 2024 | www.navatelangana.com

మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రియల్ ఎస్టేట్స్ ఏజెంట్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌ను వారి నివాసంలో ఘనంగా శాలువాల తో చైర్మన్ ను సత్కరి ంచారు.రియల్ ఎస్టేట్స్ ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో రియల్ ఎస్టేట్స్ ఏజెంట్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పులిజాల రవికిరణ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మహమూద్, పీటర్, రామకృష్ణ, ఖాజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శివాలయంలో పూజలు..

నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని చుక్కంపేట గ్రామంలో గత మూడు రోజుల నుంచి నూతన ంగా శివాలయంలో గిరిధర్ రెడ్డి. తనయుడు అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో శివాల యం ప్రారం భం ధ్వజస్తభం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన గిరిధర్ రెడ్డి. ఆయన కుమారుడు అభి మన్యు రెడ్డి పూజలు నిర్వహి ంచారు. అనంతరం ఫంక్షన్ హాలును ప్రారం భించారు. ఈ కార్యక్ర మంలో మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యుడు శ్రీనివాసరెడ్డి.జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.



రాజాపూర్ ఎంపీపీ సుశీల, మోతిగానాపూర్ ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి, నరసింహులు, ఆనంద్ గౌడ్, పలువురు ఉన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభం

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్
- ద్వితీయ భాష పరీక్షకు 208 మంది గైర్హాజరు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ద్వితీయ సం. పరీక్షలు ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ తెలియజేసారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంతరం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు తెలిపారు. జిల్లాలో రెండవ రోజు 33 పరీక్ష కేంద్రాలలో జరిగిన రెండవ సంవత్సరం మొత్తం 9852 మంది విద్యార్థులకు గాను 9644 మంది హాజరయ్యారు. 208 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం సం. 7968 జనరల్ , 1676 ఒకేషనల్ విద్యార్థులున్నారు. ద్వితీయ సం. తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ సబ్జెక్టులకు పరీక్ష నిర్వహించబడింది.ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేసారు. పరీక్షల సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ చర్యలు చేపట్టారు. ఇంటర్ బోర్డు అధికారుల బృదం జడ్చర్ల తదితర ప్రాంతాల్లో పర్యటించారు. డీఐఈఓ నేతృత్వంలో డీఈసీ బృందం పలు ప్రైవేటు కళాశాల కేంద్రాలను సందర్శించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి మన్యంకొండలో పద్య నాటకాలు

- 4వ తేదీ వరకు వివిధ నాటక ప్రదర్శనలు
- శ్రీ మిత్ర కళ నాట్యమండలి ప్రతినిధులు

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యం, మన్యంకొండ దేవస్థానం సహకారంతో నేటి (శుక్రవారం) నుంచి ఈనెల 4వ తేదీ వరకు మన్యంకొండ క్షేత్రంలో పద్య నాటకాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు శ్రీమిత్ర కళా నాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్ రెడ్డి, వి.నారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం పద్యనాటకాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో మన్యంకొండ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గత 9 ఏళ్ల నుంచి పద్యనాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు శాస్త్రీయ నృత్య ప్రదర్శన, శ్రీరామాంజనేయ యుద్ధ ఘట్టం, మయసభ దుర్యోధన ఏకపాత్రాభినయం, శ్రీకృష్ణరాయబార నాటకం, కౌరవ సభ, కర్ణ రహస్యం, దేవేంద్రసభ, 2వ తేదీన శ్రీకృష్ణరాయబారం, మైరావణ పూర్తి నాటకం, మాయల పకీరు ఏకపాత్రాభినయం, గయోపాఖ్యాన యుద్ధం, 3వ తేదీన శ్రీరామంజనేయ యుద్ధ ఘట్టం, మయసభ దుర్యోధన ఏకపాత్రాభినయం, గురుశిష్యుల సంవాదం, 4వ తేదీన భజనలు, చిన్నారులచే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. భక్తులు పద్య నాటకోత్సవాలను తిలకించాలని వారు కోరారు. కార్యక్రమంలో శ్రీమిత్రకళానాట్య మండలి కార్యనిర్వాహక కార్యదర్శులు నర్సింలు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

ఉమరామ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

రాజాపూర్ : పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆలయాల నిర్మాణానికి కృషి చేస్తామని ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ లక్ష్మారెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమనికి మహబూబ్ నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ లక్ష్మారెడ్డి , ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరు. గణపతి శివ పార్వతి నవగ్రహ నాగ ధ్వజయంత్ర, మూర్తి ప్రతిష్ఠ మరియు యాగాన్ని పూర్ణాహుతితో ముగించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన వారి ఇరువురికి యువనేత అభిమన్యు రెడ్డి, గౌ" చించోడ్ గిరిధర్ రెడ్డి ఇరువురి అతి థులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజాపూర్, బాలా నగర్ మండలాల్లోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, పలువురు ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు చొక్కంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు భయపడకుండా చదవాలి

హన్వాడ : విద్యార్థులు భయపడకుండా చక్కగా చదవాలని, విద్యార్థులు సరైన ఆలోచ నలతో ముందుకు వెళ్తేనే జీవితంలో మంచి ఉన్నత స్థానానికి ఎదుగు తారని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు. గురు వారం మండల కేంద్రంలోని బాలాజీ కొండ దేవాలయంలో ఏర్పాటు చేశారు. పదవ తరగతి విద్యా ర్థులకు మానసిక ప్రేరణ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు.. పదవ తరగతి లోనే తీసుకునే సరైన ఆలోచనలే భవిష్యత్తు జీవితాన్ని విజయవంతం చేస్తా మన్నారు.చదువులో చక్కని ప్రతిభ కనబరిచిన సాయి,కీర్తనలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హన్వాడ,మహమ్మదాబాద్ మండలాల జిహెచ్ఎంలు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు: ఎస్పీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రతినిత్యం ఎన్నోరకాల ప్రమాదాలు నివారణ కోసం చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. గురువారం రోడ్డు భద్రత మరియు ప్రమాదాలపై అవగాహన లేకపోవడం, అందుకని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు రహదారి భద్రత,ప్రమాదాల నివారణ పై అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .ప్రయాణికులకు, ప్రజలకు, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరిం చాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు.రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.ప్రతి వాహన దారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబం ధనలు పాటించాలని సూచించారు. రోడ్డుప్రమాదంలో అపస్మారక స్థితిలో వున్న వారిని నిర్వహించి ప్రాణాలు ఎలా కాపాడాలో నిర్వహించే విధానం గురించి గవర్నమెట్ డాక్టర్ తో శిక్షణా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రైనీ చిత్తరం జన్, అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్,గవర్నమెట్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మారుతున్న .... రాజకీయాలు

- బీఆర్ఎస్‌కు ఎదురుగాలి
- ప్రధాన పార్టీలకు రాం రాం
- టికెట్లు రాకుంటే పార్టీలు మారే యోచన
- ఆరు గ్యారంటీలపై ప్రజల నమ్మకం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి.శాసన సభ ఎన్నికల తర్వాత మళ్లీ రాజకీయాలు శరవేగంగా మారు తున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్,బీజేపీకి ఎదురుగాలి వీస్తోంది. కొంతమంది అయితే పార్టీలో అవకాశాలు రాని వారు చేసేది ఎమి లేక బీజేపీ పార్టీలోకి పోవడానికి సిద్ధమౌతున్నారు. కాంగ్రెస్‌లో ఉండి పార్లమెంటు బరిలో నిలవడానికి ఇప్పటికే నాయకులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మిగితా పార్టీల్లో అయితే పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు తీవ్రం చేశారు.



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వచ్చే వారంలో పార్లమెంటుకు నోటిఫికేషన్ వెలువడనున్నది. ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల వేళ జిల్లా రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. రెండు దశాబ్దాల పాటు జిల్లా రాజకీయాలలో మచ్చలేని పాలన నిర్వహించిన నాయకులు సైతం ఉనికికోసం పార్టీలు మారుతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎంపీగా , టీడీపీలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి అనేక మార్పులకు కారణమైనా పోతుగంటి రాములు సైతం బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరుతున్నారు. బీజేపీ సిద్ధాంతికంగా మంచి పేరున్న పార్టీ కాదు. అయినా.. బీఆర్ఎస్‌లో నాయకుల విధానాలు నచ్చకపోవడంతో పాటు ముఖ్యంగా ఆత్మగౌరవం కోసం పార్టీ మారతున్నామని చెబుతున్నారు. ఎంపీ రాములు, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి సైతం బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరుతున్నారు. చేరికలు ఇక్కడితోనే సరిపోలేదు. బీజేపీలో ఉన్న ప్రధా నాయకులు సైతం పార్టీ మారే ఆలోచనలో ఉన్నారు.

బీజేపీలో ఉండి ఎంపీ సీటు ఆశించిన వారు ముగ్గురు ఉన్నారు. ఇందులో ఒకరికి అవకాశమిస్తే...మిగితా ఇద్దరు పార్టీ మారే అవకాశముంది. ఇప్పటికే వారు అనేక పార్టీలు మారారు. ఒక శాంతి కుమార్ మాత్రమే బీజేపీలో మొదటి నుంచి ఉన్నారు. పార్లమెంటు ఎన్నికల కోసం నోటిపికేషన్ రాగానే అనేక మార్పులు జరిగే అవకాశా లున్నాయి. అధికారమే లక్ష్యంగా పనిచేసే నాయకులు టికెట్‌కోసమే పనిచేస్తారు. టికెట్ రాకుంటే పార్టీలను వీడుతారు. ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో జరిగేది అదే. నాగర్ కర్నూల్‌లో కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీ మల్లు రవికి అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక బీజేపీ నుంచి ఇప్పటి వరకు బంగారు శృతికి అవకాశం ఇస్తారని అనుకున్నారు. అయితే బీజేపీలోకి ఎంపి రాములు చేరడంతో బంగారు శృతి రాజకీయ మనుగడ ప్రశ్నార్థ కంగా మారింది. ఇక బీఆర్ఎస్ నుంచి గువ్వల బాలరాజు పోటీలో ఉంటారనే చర్చ జరుగు తోంది. మారిన రాజకీయాల నేపథ్యంలో ఇతరులకు అవకాశం వస్తే...గువ్వల రాజకీయ భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి. మహబూబ్‌నగర్‌లో బీఆర్ఎస్ నుంచి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి బరిలో ఉంటారే సమాచారం.అదే జరిగితే... తాజా ఎంపీ మనుగడ కోసం ఇతర పార్టీలో చేరే అవాకాశాలున్నాయి.

ఉన్నత విలువల పాఠశాల లుంబిని

- విద్యాశాఖ అధికారి ఏ రవీందర్

నవతెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణంలో గత 3 దశాబ్దాలుగా ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందిస్తున్న పాఠశాల లుంబిని ఉన్నత పాఠశాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ పేర్కొన్నారు. గురువారం లుంబిని పాఠశాల లో జరిగిన పదవ తరగతి వీడ్కోలు సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావంతో లుంబిని పాఠశాలను మూడు దశాబ్దాలుగా నడపడం గొప్ప విషయమన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు లేని సమయంలో ఉత్తమమైన విద్యను అందించాలనే లక్ష్యంతో లుంబిని పాఠశాలను స్థాపించడం జిల్లాకే గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠ్యప్రణాళికననుసరించే కాకుండా పాఠ్యేతర ప్రణాళికలను కూడా సమర్థవంతంగా నిర్వహించడం లుంబిని పాఠశాల చేస్తున్న విద్యా యజ్ఞమన్నారు. కేవలం విద్యాబోధనే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలను, సైన్స్ ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయడం లుంబిని పాఠశాలకే సాధ్యమన్నారు. ప్రధాన వక్త, ఆసియా నెట్ తెలుగు విభాగం పూర్వ సంపాదకులు కాసుల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి చదువు అనేది కీలకమని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా చక్కగా చదువుకుని పరీక్షలు రాసి లుంబిని పాఠశాలకు గొప్ప



పేరును తీసుకురావాలన్నారు. ఎక్కువగా ఫోన్ లకు అతుక్కుపోకుండా విలువైన జీవితాన్ని చదువుతో కొనసాగించాలన్నారు. ప్రముఖ ప్రముఖ కవి రచయిత తంగిరాల చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా మూడు విషయాలు గుర్తు పెట్టుకోవాలని మొదటగా తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని, భవిష్యత్తులో గొప్ప లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికనుగుణంగా విద్యను కొనసాగించాలని సూచించారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్ మాట్లా డుతూ విద్యార్థులు ఈ పదవ తరగతి పరీక్షల్లో మంచి విజయాన్ని సాధించి లుంబిని పాఠశాలకు గొప్ప పేరు తీసుకురావాలన్నారు. కాళోజి అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లా డుతూ గత 30 సంవత్సరాలుగా మాహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నడుపుతున్న లుంబిని పాఠశాల కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా సాంస్కృతిక కేంద్రంగా



భాషిల్లుతుండడం గొప్ప విషయ మన్నారు. అంతేకాదు మానవీయ విలువలను అందించడంలో అనేక కార్యక్రమాలను లుంబిని నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. సభా ధ్యక్షులు లుంబిని పాఠశాల డైరెక్టర్ లక్ష్మణ్ గౌడ్ మాట్లా డుతూ లుంబిని పాఠశాలను లాభాపేక్షతో కాకుండా విద్యార్థులకు ఒక మంచి విద్యను అందిం చాలనే సదాయశయంతో లుంబిని పాఠశాలను గత 33 సంవత్సరాలుగా నడుపు తున్నా మన్నారు. కేవలం విద్యతో కాకుండా విద్యా ర్థులకు మానవ విలువలను అందించే క్రమంలో అనేక సాహిత్య, సాంస్కృతిక, ఉపన్యాస కార్యక్రమాలను రెగ్యులర్ గా నిర్వహించడం జరుగుతుందన్నారు. మంచి బోధనతో మంచి విద్యార్థులను తయారు చేయడమే లుంబిని యొక్క లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ పట్టణ అధ్యక్షులు వంశీమోహన్ రెడ్డి, జి ప్రధాన కార్యదర్శి మహమూద్, జలజం జూనియర్ కళాశాల కస్పాండెంట్ రమేష్ గౌడ్, జలాలుద్దీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

- కోచింగ్ లేకుండానే సొంతంగా సన్నద్ధం
- కుటుంబ సహకారం మరువలేనిది : వి.కౌసల్య



చిన్నప్పటి నుంచీ అడుగడునా కష్టాలే. చదువులన్నీ ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే. 'అయితేనేం చదవాలి.. ప్రభుత్వ ఉద్యోగం కొట్టాలి' అనే సంకల్ప బలంతో ముందుకెళ్లింది. కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరగకుండా.. సొంతంగానే ప్రిపేర్ అయ్యింది.భర్త సహకారంతో ఓవైపు గురుకుల కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తూనే పోటీ పరీక్షలకు సన్నద్ధ మైంది. కృషి ఉంటే మనుషులు రుషుల వుతారనే నానుడి నిరూపితం చేస్తూ ఒకే సారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలను కొట్టింది. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకులకు చెందిన వి.కౌసల్య చిన్నప్పటి నుంచి చదువుల్లో చురుగ్గా ఉండేది. ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదివింది. అడ్డాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, మహబూబ్‌నగర్‌లోని మహిళా డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదివింది. మహబూబ్ నగర్‌లో బీఈడీ పూర్తి చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎమ్మెస్సీ మ్యాథ్స్ పూర్తి చేసింది. 2020లో కె. మల్లేశ్‌తో వివాహం జరిగింది.భర్త సహకారంతో పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్నది.



అదే సమ యంలో ఘటకేసర్‌లోని గురుకుల పాఠశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నది.అక్కడ పనిచేస్తూనే వరుసగా పోటీ పరీక్షలు రాస్తున్నది. గతేడాది గ్రూప్-1 పరీక్షలు కూడా రాసింది. టీచింగ్‌పై ఆసక్తితో జేఎల్, డీఎల్ నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసింది. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా సొం తంగా నోట్స్ ప్రిపేర్ చేసుకుని సొంతంగా ప్రిపేర్ అయింది. జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టులను ఒకేసారి కొట్టి ఔరా అనిపించింది. పోటీపరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నది.

భర్త కుటుంబ సహకారం మరువలేనిది

నేను ఆరున్నరేండ్లుగా గురుకుల కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నాను. పెండ్లయిన తర్వాత ఇంటికి పరిమితం కావొద్దనుకున్నాను. పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని నిర్ణయించుకున్నాను. ఈ విషయంలో నా భర్త కె.మల్లేశ్, మా తల్లిదండ్రులు వన్నం శ్రీహరి, వసంత సహకారం మరువలేనిది. ఓవైపు గురుకుల కళాశాలలో పిల్లలకు బోధిస్తూనే నేనూ సబ్జెక్టుపై మరింత పట్టు కోసం రోజుకు 10 గంటలకు పైగా ప్రిపేర్ అయ్యాను. ఎగ్జామ్ సమయం దగ్గర పడ్డ సమయంలో నెల రోజులు సెలవు పెట్టి రేయింబవళ్లు చదివాను. ఫిబ్రవరి 28న వెలువడిన డిగ్రీ లెక్చరర్ ఫలితాల్లో, 29న విడుదలైన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించాను. ఒకేసారి రెండు ఉద్యోగాలు రావడం సంతోషంగా ఉంది.

ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

- నాయకులు తహసీల్దార్ తిరుపతయ్యకు ఫిర్యాదు
- కోర్టులో కేసు ఉన్న కొనసాగుతున్న ఇంటి అక్రమ నిర్మాణం

నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు కొన సాగుతున్నాయని స్థానిక నాయకులు గురువారం తహసీల్దార్ తిరుపతయ్యకు ఫిర్యాదు చేశారు. గతంలో బీసీ కాలనీలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇండ్లు నిర్మానిస్తున్నారని అప్పటి సర్పంచ్‌పార్వతమ్మ రాజేశ్వర్,సెక్రెటరీ రాఘవేందర్ రెడ్డి లు గ్రామ పంచాయతీ తరపున ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మిస్తు న్నారని... గ్రామ పంచా యతీ తరపున గతం లో మూడుసార్లు నోటీసులు కూడా ఇచ్చారు.



అయినా కూడా ఇల్లు నిర్మాణ పనులు ఆపే యకుండా ఇల్లు నిర్మాణ పనులు కొనసాగి స్తున్నా రనిన్నారు. గతంలో సర్పంచ్ పర్వతమ్మ రాజేశ్వర్, సెక్రటరీ రాఘవేందర్ రెడ్డిలు కలెక్టర్ దృష్టికి తీసుక పోవడంతో పోలీసుల ప్రొడక్షన్ ద్వారా పనులను నిలిపించారు. ప్రభుత్వ స్థలంలో ఉన్నదా లేదా ప్రైవేట్ స్థలంలో ఉన్నదాని అడ్వకేట్ కమిషనర్ను నియమించడం జరిగింది. ఇరుపక్షాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ సర్వే చేసి రిపోర్టు పంపించ వలసిందిగా కోర్టు ఆదేశించారు. ఆ స్థల విక్రయి దారు సపోర్టుతో బలవంతంగా పనులు మొదలు పెట్టి గతంలో పిల్లర్ల స్థాయిలో ఇల్లు నిర్మాణం ఆగి పోయిన తర్వాత... స్థానిక సర్పంచ్ పదవి కాలం ముగిసిన తర్వాత ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని.. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ఇంటి నిర్మాణం ప్రారంభించారని స్థానిక నాయ కులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.



ప్రైవేటు పాఠశాల ప్రారంభం



వనపర్తిరూరల్ : వనపర్తి పట్టణం మర్రికుంటలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎస్ ఎస్ ఆర్ ప్రైవేట్ పాఠశాలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరాల కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్ వెకటేష్ ,సత్యం సాగర్, యాదగిరి ,విభూది నారాయణ, షఫీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి శుభాకాంక్షలు



వనపర్తి : రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని వనపర్తి సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు, ఆఫీస్ కార్యదర్శి ఆంజనే యులు బుధవారం మర్యాదపూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాబి నెట్ ర్యాంకు పొందిన చిన్నారెడ్డిని వనపర్తి అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు...

పెండింగ్ వేతనం విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్

మదనాపురం : మధ్యాహ్నం భోజన కార్మికులకు గౌరవ వేతనం గత నవంబర్ నెల నుంచి ఫిబ్రవరి వరకు నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. గురువారం కొత్తకోట మండల ఎంఈఓ కృష్ణయ్యకు కార్మికులతో కలిసి వినతిపత్రం అందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన కార్మికులచే ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆరోపించారు. వేతనంతో పాటు కూరగాయలు, గుడ్ల బిల్లులు సక్రమంగా ఇవ్వడం లేదని చెప్పారు. కోడిగుడ్లకు బడ్జెట్ కేటాయించి ఇవ్వాలని, సబ్సిడీ గ్యాస్‌ను సరఫరా చేయాలన్నారు. సంవత్సరానికి కాటన్ యూనిఫామును రెండు జతల దుస్తులు ఇవ్వాలని వెల్లడించారు. ప్రమాద భీమ , పీఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం ప్రతినెల 5వ తేదీ లోపు వేతనంతో పాటు కూరగాయల బిల్లులు ,గ్యాస్ బిల్లులు, గుడ్ల కు సంబంధించిన డబ్బులను విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి స్కూల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రొజిడింగ్ కాఫీని అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల కన్వీనర్ బాలస్వామి, ఆంజనేయులు, ఖాజాబీ, కవిత ,గోపమ్మ, చిన్నమ్మ, పద్మ మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వివాహా వేడుకల్లో.. సీపీఐ(ఎం) నాయకులు



మదనాపురం : మండలంలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) మండల నాయకులు సంగనమోని రాములు కుమార్తె వివాహ వేడుక కొత్తకోట మండలంలోని ఆనంద్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగింది. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, నాయకులు హాజరై నూతన దంపతులు లక్ష్మిఅశోక్‌ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు,జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్,మండల కార్యదర్శి వెంకట్ రాములు,నాయకులు బాల్ రెడ్డి,ఆంజనేయులు, విష్ణు ,వెంకటేష్, చెన్నయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి అభివృద్ధికి కృషి చేయాలి

వనపర్తి రూరల్ : వనపర్తి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వచ్చిన పూర్ణచందర్‌ను బీఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు. వనపర్తి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని వనపర్తి పట్టణంలో మిగిలిపోయిన రోడ్డు వెడల్పు పనులు దళితవాడల అభివృద్ధి తదితర మిగిలిన పనులు పూర్తి చేయాలని చేయాలని కోరారు.

జాతీయ మహాసభ పోస్టర్ విడుదల



ఆత్మకూరు : సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్ర జాపంథా జాతీయ మహాసభలను జయప్రదం చేయలని శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు సీపీఐ (ఎమ్ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా వనపర్తి కార్యదర్శి సీ. హన్మంతు సీపిఐ(ఎమ్ఎల్) ప్రజాపంథా అమరచింత మండల కార్యదర్శి. రాజన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి సీ. రాజు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు. వెంకటేష్, సామెల్, కళాకారులు సత్యం, విజయ్, గౌస్, కుర్మన్న, ఉంద్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారెడ్డికి ఘన సన్మానం



వీపనగండ్ల : రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా డాక్టర్ మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి ప్రజా భవన్ లో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేసిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసి సముచిత స్థానం కల్పించడం పట్ల రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారెడ్డికి కృతజ్ఞతలు

పెబ్బేరు :రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి చిన్నారెడ్డి పదవీ బాధ్యతలు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డికి పాత పల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు బొకే అందించి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారెడ్డి సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరం అని ఆయన అనుభవం చూసి అధిష్టానం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ తో పాటు నాయకులు రామచంద్రయ్య నాయుడు మహేష్ నాయుడు ఉన్నారు.

శివ స్వాములను కలిసిన రావుల

వనపర్తి రూరల్ : శివ స్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్న సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలోని చింతల ఆంజనేయ స్వామి దేవాలయంలో పెద్దగూడెం తండాలో శివ స్వాములను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంబడి గౌస్ నందిమల్ల రమేష్ , ధర్మానాయక్ , కృష్ణ నాయక్ , రూప్లా నాయక్ , శత్రు నాయక్ , సయ్యద్ , ముధసర్ , బోయ మురళి నాయుడు , ధర్మేందర్ , కొత్తకోట బాలయ్య నాయుడు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా అంకిత, డీఈఓగా అభినయ్ ఎంఈఓ గా వెంకటేష్ గా హెచ్ఎంగా పవిత్ర 42 మంది విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరమ్మ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వరమ్మ ఉపాధ్యాయులు దాసరి కృష్ణ,రాజస్వప్న ,శేఖర్, రాధ, స్వామి సి ఆర్ పి వెంకటేష్ పాల్గొన్నారు

'పది' పరీక్షల నిర్వహణ బాధ్యత సూపరింటెండెంట్లదే

- కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

వనపర్తి : పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా విద్యా శాఖ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, ఎం.ఈ.ఓ లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్చి 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సుపరిండేంట్ లు ఎలాంటి అలసత్వం కానీ ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 35 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిల్లో మొత్తం 6906 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షకేంద్రాలకు ప్రశ్నా పత్రాలు తరలించడం, వాటిని పరీక్షా కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్నాపత్రాలను తెరవాలని చెప్పారు. సంబంధిత కేంద్రాలకు చెందిన ప్రశ్నాపత్రాల కోడ్ ను జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. అధికారులు తప్పనిసరిగా పరీక్షల షెడ్యూలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు రోజుల ముందే పరీక్షా కేంద్రాలను శుభ్రం చేసుకోవాలనీ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కాపీయింగ్ ను ప్రోత్సహించ వద్దని అలాంటివి



తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు అకాస్మాత్తుగా ఏదైనా జరిగినా, లేదా ఏదైనా అత్యవసరం ఉన్నా వెంటనేపై అధికారులకు తెలియజేయాలన్నారు. సెంటర్లలోకి ఎట్టిపరి స్థితుల్లో సెల్ ఫోన్ అనుమతి లేదని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థికి హాల్‌టికెట్ జారీ చేసే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఎం. ఈ. ఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో గోవిందరాజులు, ఎ.సి.జి. గణేష్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఓఎంఈవోలు పాల్గొన్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి ఎంపికపై హర్షం

- ఉమ్మడి జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయు మాజీ ఉపాధ్యక్షులు బీ.కొండన్న యాదవ్



పెద్దమందడి : జర్నలిస్టుల సమస్యలపై దశాబ్దాల కాలం పోరాటాలు చేస్తున్న టీయూడబ్ల్యూజే ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ మాజీ ఉపాధ్యక్షులు బీ. కొండన్న యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్న లిస్టుల సమస్యలు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పరిష్కారమవుతాయని కలం వీరులకు మంచి రోజులు వచ్చాయని శ్రీనివాస్ రెడ్డి ఎంపిక కు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఉపాధ్యక్షులు బి.కొండన్న యాదవ్ మాట్లాడుతూ సౌమ్యుడు, నిగర్వి, నిరాడంబరుడు అయిన శ్రీనివాసరెడ్డి ప్రతి జర్నలిస్టు పిలిస్తే పలికే వ్యక్తిత్వం కలిగిన జర్నలిస్టు నాయకుడని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్ గా చేసిన అనుభవాన్ని ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించడం జరిగిం దన్నారు. ప్రతి జర్నలిస్టుల కష్టాలను ఎరిగిన నాయ కుడిని చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి యూనియన్ జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిడి మాధవరావు, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీం దర్ రెడ్డి, కొంతం ప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొలమోని రమేష్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్న యాదవ్, సీనియర్ పాత్రికేయులు మాల్యాల బాలస్వామి, పొర్దరెడ్డి, ఊషన్న, పోలిశెట్టి బాలకృష్ణ, స్టాఫ్ రిపోర్టర్ రాజు, ఎలక్ట్రా నిక్ మీడియా అధ్యక్షుడు నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివ, స్టాఫ్ రిపోర్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

ఫీల్డ్ అసస్టెంట్లను నియమించాలని వినతి



ఆత్మకూరు : అమర చింత మునిసిపల్ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారి నరసింహయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, మండల అధ్యక్షులు.కే శంకర్‌లు మాట్లాడుతూ ధర్మాపురం చంద్రప్ప తండా. చింతరెడ్డిపల్లి కిష్టం పల్లి కొత్త గ్రామ పంచాయతీలలో సీనియర్ మెట్ లుగా పనిచేస్తున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్ నియమకాలు చేపట్టాలని. అదేవిధంగా నాగల్ కడుమూరు.సింగంపేట. ఈర్లదిన్నె మస్తీపురం, మిట్ట నందిమల్లలలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు సీనియర్ మేట్లు పనిచేయడంతో ఉపాధి హామీ పథకంలో ఆశించిన మేర ఫలితాలు రావడంలేదని అన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఉన్న అనేక పనుల వల్ల ఒత్తిడికి గురవుతూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలం ఉన్నందున ప్రజలు ఉపాధి హామీ పనులకు పెద్ద ఎత్తున వస్తారని, అందుకు గాను క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు పూర్తిస్థాయిలో ఉండాలని , అదేవిధంగా కొత్త గ్రామపంచాయతీలో ఉన్న సీనియర్ మేట్లను కూడా ఫీల్డ్ అసిస్టెంట్‌గా గుర్తిస్తూ వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయంలో వారిని విస్మరించినప్పటికీ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా నిరుద్యోగుల ఆశలు నెరవేరుతాయనే ఆశతో ఎదురుచూస్తున్నారని. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉన్నటువంటి కొత్త గ్రామపంచాయతీలకు వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ ల నియామకం చేపట్టాలని. గ్రామాలలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ లను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెక్కెం కురుమన్న, నిశాంత్,.బాలస్వామి ,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబ సంక్షేమమే ధ్యేయం

- డాక్టర్ మాసిరెడ్డి



వనపర్తి : వనపర్తి జిల్లాలో కార్మికుల కుటుంబ సంక్షేమం కోసం మావి మేడ్ ప్యాక్ ఎండీ డాక్టర్ మాసిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లెల్ల ఆదిత్య రెడ్డి సహకారంతో కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, మోకాలు నొప్పులు, నడుము నొప్పులు, శరీరంలోని బాహ్య నొప్పులతో బాధపడుతున్న కార్మికులకు ఐ ఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు గంగు మాధవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు గిరిజాదేవి ఆధ్వర్యంలో మావి మేడ్ ప్యాక్ ప్యాచెస్ పంపిణీ చేసి ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్మికులకు చెప్పారు. కార్మికులు పనిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా నాయకులు సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

పలు వేడుకల్లో.. మాజీ ఎమ్మెల్యే ఆల

మదనాపురం : మదనాపురం మండలంలోని కొన్నూరు తాండలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం జరిగిన ధ్వజ స్తంభ,విగ్రహ ప్రతిష్ఠ వేడుకలకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు.నర్సింగపురం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త ఆంజనేయులు, మౌనిక వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. బిట్లి నాగ రాజు నూతన గృహ ప్రవేశానికి వెళ్లి ఇంట్లో పూజలు చేశారు. కుటుంబ సభ్యులను ఆప్యాయతతో పలుకరిస్తూ ముచ్చటించారు. కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ,జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు,బీఆర్ఎస్ దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ జయంతమ్మ శివకేశవ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు కురుమన్న,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, నాయకులు ప్రవీణ్ రెడ్డి, మనోజ్ కుమార్,శ్రీనివాసులు,రవికుమార్,జమ్ములు పాల్గొన్నారు.

గుడ్డు బజ్జీ గొంతులో ఇరుక్కొని వ్యక్తి మృతి



మదనాపురం : మండలంలోని గోవిందహళ్లి గ్రామానికి చెందిన దాసరి తిరుపతయ్య ముదిరాజ్ తండ్రి బాలస్వామి (39) వ్యక్తికి గుడ్డు బజ్జీ గొంతులో ఇరుక్కొని మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దాసరి తిరుపతయ్య తమ ఇంటి ముందు బుధవారం రాత్రి ఏడు గంటల సమయాన గుడ్డు బజ్జీలను తింటుండగా ప్రమాదవశాత్తు గొంతులో ఇరుక్కొని ఊపిరి ఆడక చనిపోయినట్లు వెల్లడించారు. మృతుడి భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు .. కేసు నమోదు చేసుకున్నామన్నారు. దాసరి తిరుపతయ్యకు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు సూచించారు.

మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది



పెద్దమందడి : గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారునికి గాయాలైన సంఘటన ఆదివారం కొత్తకోట మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి పొద్దుటూరు కి ద్విచక్ర వాహనంపై బయలుదేరగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో షేక్ ఇమామ్ హుస్సేన్ కి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వారు 108 కి సమాచారం ఇవ్వగా కడుకుంట్ల అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ప్రభాకర్ పైలెట్ రాఘవేంద్ర క్షతగాత్రునికి చికిత్స అందిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం క్షతగాత్రుని వద్ద ఉన్న 36 వేల రూపాయలు, పర్సు, ఐడి కార్డులు డాక్టర్ మాళవికకు అందజేసి క్షతగాత్రుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో 108సిబ్బందిని పలువురు అభినందించారు.



ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ

వనపర్తి రూరల్ : ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా ఎస్పీ రక్షితకే మూర్తి వనపర్తిలోని పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. సీవీ రామన్ జూనియర్ కళాశాల, త్రివేణి జూనియర్ కళాశాల కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలు ఎక్కువమంది గుమికూడా వద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి ఎస్పీ సూచించారు.

వివాహ వేడుకల్లో .. ఎమ్మెల్యే



వనపర్తి రూరల్: పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తుడిమేఘారెడ్డి మహబూబ్‌నగర్ అన్నపూర్ణ గార్డెన్లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ కుమారుని వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖిల్లా గణపురం మండల కేంద్రంలో దేవరశెట్టి చెన్నయ్య కుమారుడు రాఘవేంద్ర వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి లక్ష్మీ కృష్ణ గార్డెన్లో బాలస్వామి యాదవ్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆతిథ్యం స్వీకరించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దుకాణాలను తనిఖీ చేసిన కమిషనర్



ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలో గురువారం పట్టణంలోని వివిధ షాపులను గురువారం మున్సిపల్ కమిషనర్ నాగరాజు ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. అలాగే వైన్ షాపులకు లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. వృత్తి లైసెన్స్ తప్పక తీసుకోవలెను 2023 బి24 సంవత్సరము ట్రెండ్ లైసెన్స్ ,వృత్తి వ్యాపార లైసెన్స్ వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పురపాలక సంఘ చట్టం 2019 ప్రకారం మీ యొక్క దుకాణాన్ని సీజ్ చేయబడునని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | మార్చి 01, 2024 | www.navatelangana.com



విద్యాసంస్థలలో మాక్ పోలింగ్ నిర్వహించండి

- కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

ఎన్నికల అవగాహన కార్యక్రమం స్వీప్‌లో భాగంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్న కలెక్టర్ ఆదేశాలతో, డీఆర్‌డీఏ అధికారులు విద్యార్థులకు ఓటు విలువ తెలియజేసేలా రేపు పలు విద్యాసంస్థలలో మాక్ పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో విద్యార్థులు తెలుసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టానున్నట్లు డీఆర్‌డీఓ పీడీ చిన్న ఓబులేసు తెలిపారు.

ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షించుట



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని ఉపాధి హామీ పనులను పరిశీలించుటకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు మంగనూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న కాలువ పూడిక తీత పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ మస్టర్ వెరిఫికేషన్ చేశామని, ఎక్కువ పని గంటలు పనిచేసినచో అధిక వేతనం పొందవచ్చన్నారు. పని ప్రదేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జి.కతలప్ప, ఏపీఓ మల్లికార్జున్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి విమల పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీని సందర్శించి ఎండలు ఎక్కువగా ఉన్నందున సేడ్ నెట్ ను ఏర్పాటు చేయాలని, సైన్ బోర్డు పెట్టాలని, క్రమం తప్పకుండా నీరు అందించాలని సూచించారు.

నేటి నుంచి పశువులకు రోగ నిరోధక టీకా

నవతెలంగాణ-తాడూర్

పాడి పశువులకు రోగ నిరోధక టీకాలు వేయించుకోవాలని వెటర్నరీ డాక్టర్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి 30వ తేదీ వరకు పాడి పశువులకు గాలికుంటు ఉచిత టీకాలను వేయనున్నట్లు తెలిపారు. రైతులు తమ పశువులకు భవిష్యత్తులో ఎలాంటి రోగాలు రాకుండా ఈ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని రైతులను కోరారు.

వివాహ వేడుకకు వంగ అనూష, రాజశేఖర్ గౌడ్ హాజరు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని తాళ్ల నర్సింహాపురంలో జరిగిన కిరణ్ కుమార్, పల్లవిల వివాహానికి వారి కుటుంబ సభ్యులు తడకల చిట్టెమ్మ ఆహ్వానం మేరకు గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ యువ నాయకులు వంగ అనూష, రాజశేఖర్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువకులు, గ్రామస్తులున్నారు.

'సెల్ టవర్‌ను ఇండ్లకు దూరంగా నిర్మించాలి'



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని యన్మన్‌బెట్లలో నిర్మిస్తున్న సెల్ టవర్‌ను ఇండ్లకు దూరంగా నిర్మించాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు పోతుగంటి బాలకృష్ణుడు మాట్లాడుతూ ఇండ్ల మధ్యలో ఈ సెల్ టవర్లు నిర్మించడం వల్ల ప్రజలు రేడియేషన్‌కి గురై అనారోగ్య సమస్యల బారిన పడతారన్నారు. కాబట్టి ఈ సెల్ టవర్‌ను ఇండ్లకు 500మీటర్ల దూరంలో నిర్మించాలని ఎయిర్టెల్ సమస్త వారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గాయపడిన వారికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-అచ్చంపేట

శ్రీనివాసులు, బాలకిష్టయ్యలు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని మాక్స్ క్యూర్ హాస్పిటల్, కామినేని హాస్పిటల్‌లలో చికిత్స పొందుతున్నారు. వారికి మాల ఉద్యోగుల ఐక్య వేదిక అచ్చంపేట డివిజన్ ఆధ్వర్యంలో ఇద్దరికీ రూ.40వేల చొప్పున రూ.80వేలు ఆర్థిక సాయం చేశారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పంబ నారాయణ, అధ్యక్షులు కల్మల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నారుమోళ్ళ రవిందర్, వ్యవస్థాపక అధ్యక్షులు జీవన్ కుమార్, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బందెల జనార్ధన్, ఉపాధ్యక్షులు ఇమ్మడి సైదులు ఉన్నారు.

సైన్స్ ఇన్‌స్పైర్‌లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-కందనూలు



గత నెలలో ఆన్‌లైన్ నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఇన్‌స్పైర్ జూనియర్ విభాగంలో జిల్లా కేంద్రంలోని విద్యాధికారి ఛాంబర్‌లో సైన్స్ ఇన్‌స్పైర్ బహుమతులు గురువారం ప్రకటించారు. అందులో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి చదువుతున్న నవిజ్ఞకు జనరల్ సైన్స్ జూనియర్ విభాగంలో జిల్లాలో రెండో స్థానంలో నిలిచి జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా బహుమతిని తీసుకుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.రాజు తెలిపారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు అమ్మాయికి అభినందించారు. జిల్లాలో రెండో స్థానా ని నిలబెట్టిన సైన్స్ టీచర్ తేజస్వినికి పాఠశాల యాజమాన్యం అభినందించారు.

సత్తా చాటిన పదర నల్లమల్ల విద్యార్థి

- ఒకేసారి మూడు జాబ్స్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ డెస్క్



ఉద్యోగాలు సాధించాలంటే పట్టుదలతో కృత నిశ్చయంతో ఎంచుకున్న లక్ష్యాన్ని గురిపెడుతూ ఇతర వ్యాపకాలకు ఎక్కడ తావివ్వకుండా చదివే లక్ష్యంగా ఎలాంటి కోచింగ్ లేకుండా తన సొంత ప్రిపేర్‌తో నేటి రోజులలో ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడం అతని ప్రతిభకు పట్టమని చెప్పవచ్చు. పదర గ్రామానికి చెందిన గొల్లం మల్లయ్య, పార్వతమ్మ దంపతుల కుమారుడు గొల్లం సురేష్ గురువారం ప్రకటించిన గురుకుల పరీక్ష ఫలితాలలో ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తల్లిదండ్రులు, గ్రామస్తులు యువకులు, స్నేహితులు, హర్షం వ్యక్తం చేశారు. సురేష్ యాదవ్‌కు తెలుగు, పీజీటీ, గురుకుల జేఎల్ లెక్చరర్‌గా జాబ్‌లకు ఎంపిక అయ్యారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినప్పటికీ చదువుకు అవేమీ అడ్డు రావనే విధంగా అనేకమందికి ఆదర్శంగా ఉండేలా ఒకేసారి మూడు ఉద్యోగాలను సాధించడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. కృషి పట్టుదలతో పట్టు వీడని విక్రమార్కుడిలా ఈ పోటీ ప్రపంచంలో రాకెట్‌లా దూసుకెళ్తూ విజయాలను సొంతం చేసుకోవడంతో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. స్నేహితులు సురేష్‌కు సన్మానం చేసి అభినందించారు.

ఐకేపీ వీఓఏలను ప్రభుత్వం ఆదుకుంటుంది

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నవతెలంగాణ-అచ్చంపేట



ఐకేపీ(ఇందిరా క్రాంతి పథకం)లో పనిచేస్తున్న వీఓఏలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం అమ్రాబాద్, పదర మండలాల తెలంగాణ ఐకేపీ వీఓఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్వాతంత్ర యూనియన్ ఆధ్వర్యంలో డిండి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ వీఓఏల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ రుణ సౌకర్యాలను మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని వీఓఏలకు సూచించారు. శ్రీనిధి ద్వారా రుణాలు తీసుకున్న మహిళ సభ్యురాలు క్రమం తప్పకుండా అప్పులు చెల్లించే విధంగా చూడాలని సూచించారు. మహిళా సంఘాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరిన్ని అవకాశాలను కల్పించే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-కందనూలు



జిల్లాలో గురువారం నుండి ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో భాగంగా తెలుగు పరీక్ష జరగగా 5972 మంది పరీక్షకు హాజరు కాగా, 207 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకట రమణ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 32 ఇంటర్ పరీక్షా కేంద్రాలలో జనరల్, వొకేషనల్ కలిపి 6179 మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 5972 మంది విద్యార్థులు హాజరయ్యారని, జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని, 207 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జనరల్ అభ్యర్థులు 5066 మందికి గాను 4894 మంది హాజరు కాగా, 172 మంది గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ 1113 మందికి గాను 1078 మంది హాజరు కాగా 35మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు కూడా జిల్లాలో పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు.

3న పల్స్ పోలీయో

- నవతెలంగాణ- బిజినేపల్లి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రత్యేకంగా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు గల చిన్నారులకు ఈనెల 3న పోలియో ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాలలో పోలియో చుక్కలు ఉచితంగా వేస్తానట్లు గురువారం మండల వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 12 పోలియో కేంద్రాలలో గుర్తించిన 2042 మంది చిన్నారులకు ప్రత్యేక వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేస్తామన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్, గ్రామపంచాయతీ కార్యాలయం, ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో, శాయిన్‌పల్లిలో గ్రామపంచాయతీ కార్యాలయం, మహదేవునిపేటలో ప్రాథమిక పాఠశాలలో, మమ్మాయిపల్లిలో ప్రాథమిక పాఠశాలలో, వట్టెంలో ఆరోగ్య ఉప కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, వెలుగొండలో ఆరోగ్య ఉప కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, పోలేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేకంగా పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. పోలియో చుక్కలు 0-5 సంవత్సరాల వరకు రెండు చుక్కల మందును ఉచితంగా వేస్తారని, ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ప్రత్యేకంగా సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమానికి, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువత మహిళా మండలి సభ్యులు, స్వచ్ఛంద సంస్థల వారు సహకరించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440656369లో సంప్రదించాలని తెలిపారు.

ఊరుకొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించుకొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఆరోగ్య పర్యవేక్షకులు ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తప్పనిసరిగా పల్స్ పోలియోపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఊరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాలుగు ఆరోగ్య ఉప కేంద్రాలకు సంబంధించి వయస్సు 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు మార్చి 3న పోలియో చుక్కలు వేయించాలన్నారు. మండలంలో 3 రూట్ల ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో 20 పోలియో బృందాల ద్వారా వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తల ద్వారా పల్స్ పోలియో నిర్వహిస్తామన్నారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మల్లురవిని ప్రకటించాలి

- కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కందనూలు

డాక్టర్ మల్లు రవికి నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించాలని నాగర్‌కర్నూల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కుంభం మల్లేష్ గౌడ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, కాంగ్రెస్ సిద్ధాంతాలే శిరోధార్యంగా, సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో, కుల మత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని కోరుకొనే వ్యక్తి, కాంగ్రెస్‌తోనే సమాజానికి మేలు జరుగుతుందని నమ్మిన వ్యక్తి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అండగా ఉండే డా.మల్లురవిని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎంపీ ఎన్నికల్లో 14 ఎంపీ సీట్లు గెలిపించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కోరికను నెరవేర్చడంతో పాటు, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా తల్లి సోనియమ్మ రుణాన్ని తీర్చుకునే బాధ్యత మాపైన ఉందన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని పీఏసీఎస్ సమావేశం హాలులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ కార్యదర్శి ఈ.రాములు మాట్లాడుతూ డా.మల్లు రవి నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందినారని, గతంలో ఆయన కుటుంబంలోని మల్లు అనంతరాములు, కాంగ్రెస్ పార్టీకి 50ఏళ్ల నుండి ఎన్నో సేవలు అందించి, పార్టీలకతీతంగా మన్ననలు పొందారన్నారు. గడిచిన అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపునకు డాక్టర్ మల్లు రవి ఎంతో కృషి చేశారన్నారు. జడ్చర్లలో ఆయనకు పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ, త్యాగం చేసి, స్థానిక అభ్యర్థుల గెలుపు కోసమే కృషి చేశారని, మల్లు రవికి నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ ఇస్తే అన్ని నియోజకవర్గాలలోని ప్రజలు ఆదరించి ఎంపీగా గెలిపించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ.గౌస్, ఏఐసీసీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు కమ్యూనికేషన్ కో-ఆర్డినేటర్ తగిలి శ్రీనివాసులు, మహబూబ్‌నగర్ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ నాయకుడు మిట్టు టైటాన్స్, కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కోడేరు : సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే శిరోధార్యంగా, సమాజం పట్ల సంపూర్ణ అవగాహనతో, కుల మత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని కోరుకొనే వ్యక్తి, కాంగ్రెస్ పార్టీతోనే సమాజానికి మేలు జరుగుతుందని నమ్మిన వ్యక్తి డాక్టర్ మల్లురవినే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని ఒక ప్రకటనలో కోడేరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఓటర్లుగా ఉన్న ఏకైక సామజిక వర్గం మాదిగలు తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎంపీ ఎన్నికల్లో 14 ఎంపీ సీట్లు గెలిపించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కోరికను నెరవేర్చడంతో పాటు, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణాన్ని తీర్చుకునే బాధ్యత మాపైన ఉందని సగర్వంగా తెలిపారు.

పది పరీక్షల నిర్వహణ పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లదే

- డీఈఓ గోవిందరాజులు

నవ తెలంగాణ-కందనూలు



పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సుపరింటెండెంట్‌లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో జిల్లా విద్యా శాఖ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులకు అవగాహన కల్పించారు. మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై డీఈఓ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సుపరిండేంట్‌లు ఎలాంటి అలసత్వం కానీ, ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 59 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వాటిల్లో మొత్తం 10,500 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలు తరలించడం, వాటిని పరీక్షా కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్నాపత్రాలను తెరవాలన్నారు. సంబంధిత కేంద్రాలకు చెందిన ప్రశ్నాపత్రాల కోడ్‌ను జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. అధికారులు తప్పనిసరిగా పరీక్షల షెడ్యూలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలన్నారు. రెండు రోజుల ముందే పరీక్షా కేంద్రాలను శుభ్రం చేసుకోవాలనీ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కాపీయింగ్‌ను ప్రోత్సహించవద్దని అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఆకాస్మాత్తుగా ఏదైనా జరిగినా, లేదా ఏదైనా అత్యవసరం ఉన్నా వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. సెంటర్లలోకి ఎట్టిపరిస్థితుల్లో సెల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షలకు ఇంకా 18రోజుల సమయం మిగిలి ఉందని, అప్పటివరకు విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెన్ జీపీఏస్ సాధించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఏసీజీ రాజశేఖర్ రావు, సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్, నోడల్ అధికారి కురుమయ్య, సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రోకర్, దళారులను నమ్మి మోసపోకండి!!

- అందుబాటులోకి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్
- జిల్లా రవాణా శాఖ అధికారి బాలునాయక్

నవ తెలంగాణ-కందనూలు



డ్రైవింగ్ లైసెన్స్ పొందాలనుకున్న వారు, నూతనంగా వాహనాలు కొను గోలు చేసిన వారు, ఫిట్నెస్ పొందాలనుకున్న వారు నేరుగా జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి బాలునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనవసరంగా దళారులను నమ్మి ఎక్కువ డబ్బులు పెట్టి మోసపోవద్దని సూచించారు. కార్యాలయ అధికారులు, సిబ్బందికి బయట సంచరిస్తున్న బ్రోకర్, దళారులకు మధ్య ఎలాంటి సంబంధం ఉండదని వినియోగదారులు లేదా వాహనదారులు నేరుగా స్లాట్ బుకింగ్ చేసుకొని సంబంధిత తేదీల వారిగా కార్యాలయంలో సంప్రదించి సేవలు పొందాలని తెలిపారు. మోటారు వాహన చట్టం ప్రకా రం వాహనదారులు ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలన్నారు. దళారులు ఎవరైనా ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తే ఫిర్యాదులు చేయవచ్చన్నారు.

మీడియా అకాడమీ చైర్మన్‌కు శుభాకాంక్షలు



నవ తెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని బషీర్బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా అకాడమీ చైర్మన్ బాధ్యతలను స్వీకరిస్తున్న సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా నాయకులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొండకింది మాధవరెడ్డి, పంగిడి చెరువు వెంకటస్వామి, సందు యాదగిరి, అవుట వెంకటస్వామి, బైరెడ్డి వెంకట్ రెడ్డి, పవనం వెంకటేష్, మైనపల్లి శ్రీనివాసులు, గుడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్డీఎం కౌశల్ పాండే మాట్లాడుతూ మైనర్ బాలికలకు, బాలురకు బ్యాంకు అకౌంట్లు తీసుకుని వారికి అకౌంటు విషయంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో అదేవిధంగా షీ-టీమ్ వారు మాట్లాడుతూ బాలికలు తమపై జరుగుతున్న అఘాయిత్యాలపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించాలని మీకు ఎలాంటి సమస్య ఉన్న వెంబడే 100కు డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాలెం బ్యాంకు మేనేజర్ సందీప్ కిరణ్, మండల ఎంఈఓ భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు, బిజినపల్లి ఎస్సై నాగశేఖర్ రెడ్డి, లక్ష్మీ, వెంకటయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవ తెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని కొట్రలో గురువారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు రవీందర్ రావ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో గ్రామంలో సీసీ రోడ్డు పనుల నిర్మాణ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. విడతల వారీగా గ్రామం అభివృద్ధి పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, మహేష్, రవి, కృష్ణ, మౌగులాల్, శేఖర్, దస్తగిరి, వెంకటయ్య, జంగయ్య శ్రీను, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం



నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంటు యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు కొడిదల రాము అధ్యక్షతన శుక్రవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు రమేష్ రెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ వంగ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరగబోయే నాగర్‌కర్నూలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పార్టీ ఎవరిని నిర్ణయించిన వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. దానికోసం యువజన కాంగ్రెస్ ఎలాంటి కార్యక్రమాలు చేయాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయటం కోసం ప్రతి యువజన కాంగ్రెస్ నాయకుడు సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, అడ్మిన్ వెల్టూరి రేణయ్య, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి, పీజే నాగర్‌కర్నూల్ పార్లమెంటులోని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, గద్వాల అసెంబ్లీ అధ్యక్షులు ఉదయ్ యాదవ్, హరీష్ గౌడ్ రాజేందర్, అచ్చంపేట వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్, వాహీద్, నాగర్‌కర్నూల్ పార్లమెంటులోని అన్ని మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా.శ్రీనివాస్, రాథోడ్, రాజశేఖర్, దశరథం, రసూల్, రాము, నర్సింహ పాల్గొన్నారు.

పదోన్నతులు బాధ్యతలను పెంచుతాయి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : పదోన్నతులు బాధ్యతలను పెంచుతాయని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. నారాయణపేట జిల్లాలో ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జీ. బుచ్చన్న ఏఆర్ఎస్ఐగా పదోన్నతి పొంది గురువారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏ ఆర్ ఎస్ ఐ రాంక్ వన్ స్టార్‌ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహ ంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ విధులు నిర్వర్తించిన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఏఆర్ఎస్ఐ జీ. బుచ్చన్న పదోన్నతి పై జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఆర్ఐ శేఖర్ బాబు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన నారాయణపేట ఎమ్మెల్యే



నారాయణపేటటౌన్: హైదరాబాదు జూబ్లీహిల్స్‌లోని ముఖ్య మంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణి కారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నారా యణపేట - కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మా ణంలో భాగంగా నారాయణపేట నియో జకవర్గంలోని దామ రగిద్ద మండలం నారాయణపేట మండలాలలోని అన్ని చెరువులు, ధన్వాడలో మండ లంలోని కొన్ని గ్రామాలలోని చెరువుల్లో నీళ్ల నింపేవిధంగా ప్రాజెక్టులో డిజైన్ మార్చాలని ముఖ్యమంత్రిని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. అన్ని చెరువులకు నీళ్ల నింపి అన్ని గ్రామాల్లోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని, త్వరలో పనులు ప్రారంభించి రెండేళ్లలో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : మార్చి 18 నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 38 పరీక్షా కేంద్రాలలో మార్చి 18 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు ఉదయం 9.30 నుంచి 12.30వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు 7,678 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. వారిలో 95 మంది ప్రైవేట్ విద్యార్థులున్నరని పేర్కొన్నారు. 38 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 38 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీంగా ఉంటారని తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఏ బీ సీ లుగా విభజించి వాటి స్ట్రాంగ్ రూం నుంచి జిల్లాలో 10 రూట్స్, డిస్పాచ్ అఫ్ క్వశ్చన్ పేపర్స్ 10 స్టోరేజ్ పాయింట్స్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూంల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని,144 సెక్షన్ అమలు చేయాలని, పోలీస్ శాఖ, డ్రింకింగ్ వాటర్ డీపీ ఓ చూడాలని, ఆర్‌టీసీ వారు బస్సు సౌకార్యం కల్పించాలని, పవర్ సప్లై విద్యుత్ శాఖ చూసు కోవాలని, పోస్టల్ శాఖ వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ లింగయ్య,డీఈవో అబ్దుల్ ఘనీ, డీటీఓ యాదగిరి, ఆర్ టీ ఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలను పెంచాలి..



నారాయణపేటటౌన్/ మరికల్ : ఉపాధి హామీ పథకంలో పనులు చేసేందుకు ఎక్కువమంది కూలీలకు అవకాశం కల్పించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం పనులపై డీ ఆర్ డీ ఎ, ఎంపీడీవో, టెక్నికల్‌అసిస్టెంట్లతో సమీక్షించారు. మండలంలో గ్రామాల వారీగా ఉపాధిహామీ పనులు ఎం జరుగుతు న్నాయని అడిగి తెలుసు కున్నారు. అయా గ్రామాలలో కూలీల సంఖ్య పెంచి పనికి సరిపడా డ బ్బులు వచ్చేలా చూడాలని తెలిపారు. ఉపాధి పనుల్లో వందకు పై బడి కూలీల సంఖ్య ఉండాలన్నారు. పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేసిన పనులపై స్ర్కీన్ షాట్ పెట్టాలన్నారు. టాంకర్ కు డబ్బులు ఎవరు ఇస్తున్నారని తక్కువకు ఎవరు వస్తే వారి ట్యాంకర్లు వినియోగించుకోవాలన్నారు. ప్రతి పని యాప్ లో నమోదు చేయాలన్నారు. పేఆర్డర్ ఇవ్వాలని, జాబ్ కార్డులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లపై మాట్లాడుతూ ఎక్కడెక్కడ సీసీ రోడ్లు వేస్తున్నారని, వాటి పనులు పూర్తయ్యా లేదా అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలన్నారు. సాఫ్ట్ వేర్ సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజు లేబర్ హాజరు తీసుకోవాలని కనుమనూరులో తక్కువ మంది లేబర్ ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎక్కువ లేబర్లు తీసుకోవాలన్నారు.ఆదివారం కూడా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపారామీటర్ పరిధిలో సమస్యలను పరిశీ లించి పరిష్కరించాలన్నారు. అనంతరం కొల్లంపల్లి గ్రామ ప్రైమరీ స్కూల్ జెడ్పీ హైస్కూల్‌లను తనిఖీ చేసి మన ఊరు మనబడి క్రింద జరుగుతున్న పనులు, ఎఫ్ ఎల్ ఎంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీఆర్ డీ ఏ రాజేశ్వరి, ఎంపీడీవో, ఎఫ్. ఏ. టీ. ఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.



కేసులను ఛేదించాలి : ఎస్పీ

జోగులాంబ గద్వాల : ప్రాపర్టీ నేరాల పై పూర్తి దృష్టి సాధించి అట్టి కేసులలో సరైన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతికతను ఉపయోగించి త్వరగా కేసులను ఛేదించాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం కొదండపుర్‌లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పెండింగ్‌లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూ ఎగ్జిక్యూట్‌పై, ఎన్నికలలో ఎక్సైజ్, ఎంసీసీ వాయిలెన్స్ కేసులపై, ప్రాపర్టీ కేసులు, పెండింగ్ యూఈ అరెస్ట్, పెండింగ్ కేసులపై రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , నేరాలు జరిగిన వెంటనే తగిన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను త్వరగా ఛేదించాలనీ సూచించారు. ఇట్టి కేసులలో రిపీట్ నేరస్థులకు బెయిల్ రాకుండా పీపీ ఒపీనియన్ తిసుకొని మేజిస్ట్రేట్ కు రిపోర్ట్ చేయాలని ఎస్ఐలను ఆదేశించారు. ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తరుచూ ప్రాపర్టీ నేరాలు జరిగే ప్రాంతాలను ఎంపిక చేసి అక్కడ పెట్రోలింగ్‌తో పాటు రాత్రి సమయంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో బాగంగా సీసీ కెమెరాలు లేని చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆయా ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నేను సైతం కార్యక్రమంలో బాగంగా అయా షాప్స్‌లలో, వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఎన్నికల సమయంలో నమోదైన ఎక్సైజ్ కేసులలో పెండింగ్‌లో ఉన్న వాటికి ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్ తెప్పించుకొని కేసులను పూర్తి చేయాలన్నారు. (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) కేసులలో, ప్రాపర్టీ సీజ్డ్ కేసులలో త్వరగా విచారణ పూర్తి చేసి కోర్టు లలో చార్జి షీట్ వేయాలని సూచించారు.ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు సంబంధించిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వారిని పట్టుకొని పెండింగ్‌లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూ లను ఎగ్జిక్యూట్ చేయాలనీ ఆదేశించారు. ఇసుక, మొర్రం (మట్టి) అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. యూఐలో ఉన్న ప్రాపర్టీ కేసులను పరిశీలించి అట్టి కేసులపై వెంటనే విచారణ పూర్తి చేసి కోర్టు లో చార్జ్ షీట్ వేయాలని సూచించారు. జాతీయ రహదారి పై పెట్రోలింగ్‌ను మరింత పెంచాలని ఆలంపూర్ సీఐసీ ఆదేశించారు. అయా కేసులలో అరెస్ట్ పెండింగ్‌లకు గల కారణాలను తెలుసుకొని పెండింగ్ లేకుండా ఉండేందుకు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీ. ఎస్పీ కె.సత్యనారాయణ, అలంపూర్ సీ.ఐ రవిబాబు , గద్వాల సీఐ టాటా బాబు, ఎస్పీ సీసీ లోహిత్ కుమార్, ఆలంపూర్, ఇటిక్యాల, ఉండవెల్లి, కోదండపుర్ ఎస్సైలు నాగరాజు, వెంకటేష్, శ్రీనివాస్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు షీ టీమ్ : ఏఎస్ఐ



నారాయణపేటటౌన్ : మహిళల రక్షణకు షీ టీమ్ పనిచేస్తుందని ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినులకు పలు సామా జిక అంశాలపై బాల్య వివాహాలు, గుడ్‌టచ్ బడ్ టచ్, మహిళల అక్రమ రవాణా, అమ్మాయిలను వేదించడం, బాలకార్మిక వ్యవస్థ, మూఢనమ్మకాలు తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ జిల్లాలో మహిళల హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 కు లేదా డయాల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాల్‌రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన



నారాయణపేటటౌన్ : ప్రతి నెల ఆఖరు తేదిన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని పోలీసు, రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కొన్ని సంవత్సరాన్ని క్రితం కుల వివక్ష ఉండేదని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ.. అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్షతను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ, ఎస్టీ కులాల వారిని చైతన్య పరిచి, అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని కులాలకు చెందిన వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం1989 ఈ చట్టం విశిష్టత , వినియోగించే విదానం, పోక్సో చట్టం, పౌర హక్కుల రక్షణ చట్టం తదితర చట్టాలను అమలు విధానంపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం, కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడంతో అవగాహన, చైతన్యం కలుగుతుందని అన్నారు. గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనం, దళితుల భూవివాదాలు, మహిళలపై అత్యాచారాలునిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో నారాయణపేట విద్యార్థి ప్రతిభ



నారాయణపేటటౌన్ : జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని టీఎస్‌సీఓఎస్‌టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో నారాయణపేట జిల్లా విద్యార్థి సత్తాచాటారు. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన పాటల పోటీలలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని బుజ్జమ్మ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. 33 జిల్లాల నుంచి 396 నామినేషన్లలో నారాయణపేట విద్యార్థి ప్రథమ స్థానం దక్కించుకొని నారాయణపేట జిల్లాకు పేరు తెచ్చినందుకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల సానుకూల దృష్టిని పెంచాలని, పాఠశాల స్థాయిలోనే బీజాలు వేయాలని అన్నారు. ఈ నెల 28న వరంగల్ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రంనుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సైన్స్ ఫోరమ్ చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించి, మరిన్ని కార్యక్రమాలలో విద్యార్థులని భాగస్వామ్యులను చేయాలని ఉపాధ్యాయులను ప్రేరేపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ, జిల్లాసైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్, జిల్లా సెక్టోరల్ అధికారి శ్రీనివాస్ , సీవీ రామన్ సైన్స్ ఫోరం అధ్యక్షులు బీజీ కనకప్ప తదితరులు పాల్గొన్నారు.



వివాహ, శుభకార్యాల్లో .. ఎమ్మెల్యే

ధరూర్ : గద్వాల నియోజకవర్గం,కేటీదొడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం జరిగిన వివాహ, శుభకార్యాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్ , రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్‌నాయకులు హనుమంతు నాయుడు, గద్వాల , తిమ్మప్ప , వేణుగోపాలు, షేక్షీకీ, రామకృష్ణ నాయుడు, బజారి, రాము, భాస్కర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా చెక్కు అందజేత : ఎమ్మెల్యే



ఇటిక్యాల : మండలపరిధిలోని ఆర్ గార్లపాడు గ్రామంలో గురువారం రైతు బీమా చెక్కును అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతులమీదుగా హరిజన చాంద్ భార్య సుజాతమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజెయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం నిరుపేద రైతుల పాలిట వరం అని అన్నారు. గత నెలలో అకాల మరణంతో మృతి చెందిన చాంద్ ఇంటికి స్వయంగా వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రైతు బీమా ఐదు లక్షలచెక్‌ను అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ టీ. గోపాల్, బీఆర్ఎస్ నాయకులు శేకుపల్లి భాస్కర్, ఉప్పరి పెద్ద భీమన్న, మహ బూబ్ భాషా, తెలుగు చిన్నయ్య, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో అమలు చేయాలి

- మండల నోడల్ అధికారి నిజాముద్దీన్



క్రిష్ణా : 30 రోజుల కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేయాలని మండల నోడల్ అధికారి నిజాముద్దీన్ అన్నారు. గురువారం మండలంలోని హిందూపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తగు సూచనలు చేశారు. మార్చి నెలకు సంబంధించి 30 రోజులలో అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత తరగతి విద్యార్థులలో ఉన్నటువంటి కనీస అభ్యసన సామర్థ్యాలు పెంచే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అన్నారు.ప్రతి తరగతిలోని విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా వారిని గ్రూపులుగా విభజించి వారికి అనుగుణంగా , వారిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు మీరా కులకర్ణి, ఉపాధ్యాయులు హనుమదాసు, యంఆర్ అజయ్, ప్రశాంతి కుమారి, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

- పశువైద్యాధికారి శిరీష

ఉండవల్లి : పాడి పశువులకు గాలికుంట వ్యాధులు సోకకుండా విధిగా టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి శిరీష ఒక ప్రకటనలో తెలి పారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు.. శుక్రవారం నుంచి మార్చి 31 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉండవెల్లి , అల్లంపూర్ మండలాల్లోని పాడీ పశువులున్న రైతులు పశువులకు టీకాలు వేయించి పశు సంపదను కాపాడుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రతి గ్రామంలోని పాడిపశువులను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- తహసీల్దార్ దయాకర్‌రెడ్డి



క్రిష్ణా: ప్రతీ పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ దయాకర్‌రెడ్డి అన్నారు. గురువారం కృష్ణ మండలంలోని తంగడిగిగ్రామంలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. అసమానతలు లేని సమాజం కోసం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సురేంద్రబాబు వివిధ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌అధికారులు, రెవెన్యూసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటినుంచి క్రిష్ణా రైల్వే బ్రిడ్జీపై ..

వాహనాల రాకపోకలు ప్రారంభం

క్రిష్ణా : మార్చి 17 నుంచి కృష్ణా బ్రిడ్జీపై మరమ్మతులకు 45 దినాల వరకు బ్రిడ్జీపై వాహనాల రాకపోకలు నిలిపివేశారు. ఈ నెల రెండు నుంచి కృష్ణ బ్రిడ్జీపై మరమ్మతులు పూర్తికావడంతో వాహనలు రాకపోకలను ప్రారంభించాలని ఆదేశించారు.45 రోజులపాటు ఇబ్బందుల్లో పడిన వాహనదారులు, రైతులు, విద్యార్థులు, వ్యాపారస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

శివస్వాములకు పండ్ల పంపిణీ

మరికల్ : మరికల్ మండలకేంద్రంలో రాయచూరు రోడ్డులో మణికంఠ ట్రేడర్స్ ముకుందంరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మరికల్ ఎస్సై మురళి ప్రారంభించారు. శివమాల ధరించి ఎంతో భక్తితో కాలినడకన శ్రీశైలానికి వెళ్లే భక్తులకు మార్గమధ్యంలో చలివేంద్రం ఏర్పాటుతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, జింగిడి ఆంజనేయులు, రాజేష్ యాదవ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యత అవసరం : లీడ్ బ్యాంక్ మేనేజర్



జోగులాంబగద్వాల : పట్టణంలోని ప్రభుత్వ అభ్యాసన పాఠశాలలో గురువారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని , పొదుపు చేయడం అలవర్చుకోవాలి అని అన్నారు. అలాగే ఆర్థిక మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం క్విజ్‌పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బాహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, ఎంఈఓ సురేష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకట నరసయ్య , బ్యాంక్ సిబ్బంది భరత్ , లక్ష్మన్న, మధు,సాగర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.